# India-Australia Virtual Summit

March 17, 2022

# భారత్-ఆస్ట్రేలియా వర్చువల్ సదస్సు

మార్చి 17, 2022

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ, ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి శ్రీ స్కాట్ మారిసన్ 2022 మార్చి 21న భారత్-ఆస్ట్రేలియా రెండో వర్చువల్ సదస్సులో పాల్గొనున్నారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచిన 2020 జూన్ 4 నాటి చారిత్రక తొలి వర్చువల్ సదస్సుకు ఈ సమిట్ కొనసాగింపుగా జరుగుతోంది.

రాబోయే వర్చువల్ సదస్సులో, సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం కింద చేపట్టిన వివిధ కార్యక్రమాల పురోగతిని ఇరువురు నేతలు సమీక్షిస్తారు. వివిధ రంగాలకు సంబంధించి భారత్ మరియు ఆస్ట్రేలియా మధ్య కొత్త కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు, సహకారాన్ని మరింతగా పెంపొందించుకునేందుకు ఈ వర్చువల్ సదస్సు బాటలు వేయనుంది. ఇతరత్రా అంశాలతో పాటు వాణిజ్యం, కీలకమైన ఖనిజాలు, వలసలు మరియు రవాణా, అలాగే విద్య తదితర అంశాల్లో పరస్పర సహకారాన్ని మరింత పెంపొందించుకోవడానికి కట్టుబడి ఉండేలా ఇరువురు నేతలు కృషి చేస్తారని అంచనాలు ఉన్నాయి.

ఇరు దేశాల ప్రయోజనాలు ముడిపడి ఉన్న ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై కూడా నేతలు చర్చించనున్నారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలతో పాటు ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై ఇరు దేశాల పరస్పర సహకారానికి గల ప్రాధాన్యతకు ఈ సదస్సు నిదర్శనంగా నిలవనుంది.

కోవిడ్-19 మహమ్మారి సమయంలోనూ, శాస్త్ర మరియు సాంకేతిక, రక్షణ, సైబర్, కీలకమైన మరియు వ్యూహాత్మకమైన మెటీరియల్స్, జల వనరుల నిర్వహణతో పాటు పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ మరియు గవర్నెన్స్ వంటి విషయాల్లో ఇరు దేశాలు కలిసి పనిచేయడం కొనసాగించిన నేపథ్యంలో భారత్-ఆస్ట్రేలియా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం పురోగమన బాటలో కొనసాగింది.

క్వాడ్ నేతల సదస్సు సందర్భంగా 2021 సెప్టెంబర్‌లో కోవిడ్-19 మహమ్మారి అనంతరం, ప్రధాని మోదీ మరియు ఆస్ట్రేలియా ప్రధాని మారిసన్ తొలిసారిగా వాషింగ్టన్ డీసీలో ముఖాముఖి సమావేశం అయ్యారు. 2021 నవంబర్‌లో గ్లాస్గోలో జరిగిన కాప్26 సదస్సు సందర్భంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫర్ రెజిలియంట్ ఐల్యాండ్ స్టేట్స్ (ఐఆర్ఐఎస్)ను సంయుక్తంగా ప్రారంభించారు.

**న్యూఢిల్లీ**
**మార్చి 17, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.